బరిసెట్టి లింగయ్య చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మోదునిగూడెం గ్రామానికి చెందిన బరిసెట్టి లింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం ఆయన దశదినకర్మ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

రంజాన్ కానుక అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పట్టణ కేంద్రానికి చెందిన నిరుపేద టాక్సీ డ్రైవర్ ఎండి.నయీమొద్దీన్‌కు బీజేపీ నాయకుడు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ రంజాన్ కానుకలో భాగంగా బుధవారం నాలుగు వెయ్యిల రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడిగే అశోక్, మాస శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహలింగం యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు చికిలమెట్ల అశోక్, నకిరేకల్ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రంజాన్



- ఈద్ ముబారక్
- దర్శనమిచ్చిన నెలవంక
- ముగిసిన ముస్లిముల ఉపవాస దీక్షలు
- ప్రత్యేక ప్రార్ధనలకు ఏర్పాట్లు చేసిన అధికారులు
- ముస్తాబైన ఈద్గాలు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నెలవంక దర్శనంతో రంజాన్ పండుగ వచ్చేసింది.షవ్వాల్ మాసం నెలవంక కనిపించడంతో పుణ్యఫలాల పవిత్రరంజాన్ మాసం 30 రోజుల ఉపవాస దీక్షలు ముగిశాయి.నెలరోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు కొనసాగించిన ముస్లిములు బుధవారం సాయంత్రం దీక్షలు విరమించి గురువారం రంజాన్ పండుగను జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. ఈద్-ఉల్-ఫితర్ జరుపుకో వడానికి ఉమ్మడి జిల్లాలోని ఈద్గాలు, దర్గాలను ముస్తాబు చేశారు. ముస్లిములు రంజాన్ వేడుకలు జరుపుకోవడానికి మసీదుల వద్ద మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఈద్-ఉల్-ఫితర్ చరిత్ర....

నెల రోజులపాటు రంజాన్ దీక్షలు పాటించిన ముస్లిములు పవిత్రమాసం అనంతరం షవ్వాల్ నెల మొదటి రోజు జరుపుకునే పండుగే ఈద్-ఉల్-ఫితర్ అంటారు. నమాజ్ చేసిన అనంతరం ఇష్రాఖ్ సమయం ప్రారంభమైన తర్వాత ఈద్-ఉల్-ఫితర్ రెండు రకాలుగా నమాజ్ చేస్తారు.అనంతరం ఒకరికొకరు ఈద్-ముబారక్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకొంటారు.ధనిక, పేద అనే తేడా లేకుండా సమాజంలోని అందరూ ఒకే విధమైన దినచర్యను పాటిస్తారు.అంతా ఒకే భావన, ప్రేమాభిమానాలను చాటడానికి ఈ పండుగ ప్రముఖ పాత్ర పోషిస్తున్నది.

ఫిత్రా దానం...

షవ్వాల్ మాసపు మొదటి రోజు ఈద్-ఉల్-ఫితర్ పండుగ నాడు ప్రార్థనలకు ముందు పేదలకిచ్చే దానమే ఫిత్రా. అందుకే ఈ పండుగకు ఈద్-ఉల్-ఫితర్ అని పేరు వచ్చింది. షరియత్ పరిభాషలో ఫిత్రా అంటే ఉపవాసాల పాటింపులో మనిషి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా పొరపాట్లు, లోపాలు జరుగుతూనే ఉంటాయి.ఆ లోపాలు పోయేందుకు చేసేదే ఫిత్రాదానం. సమాజంలోని నిరుపేదలు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ దానం చేస్తారు. పావు తక్కువ రెండు కిలోల గోధుమల తూకానికి సరిపడా పైకాన్ని నిరుపేదలకు దానం చేయాలి. నమాజ్ కోసం ఈద్గాకు వెళ్లేటప్పుడు 'అల్లాహుఅక్బర్-అల్లాహ్ అక్బరలాయి లాహ ఇల్లాలాహు వల్లాహూ అక్బర్, అల్లాహు అక్బర్ విలిల్లాహిల్ హమ్ద్'అనే తక్బీర్‌ను పఠించాలి.అంతేగా కుండా ఈద్గాకు వెళ్లేటప్పుడు కాలి నడకన ఒక దారిన, వచ్చేటప్పుడు మరో దారిలో రావడం ఉత్తమం.

ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ప్రత్యేకం..

ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ కోసం ఈద్గాలు, మసీదులను ముస్తాబు చేశారు.ఫజర్ నమాజ్ అనంతరం ఇష్రాఖ్ నమాజ్ సమయం ప్రారంభమైన తర్వాత నమాజ్ చేస్తారు. నమాజ్ కోసం ఆజాన్, ఆఖామత్ చెప్పనవసరం లేదు.ఈ నమాజ్‌కు ముందు ఎలాంటి సున్నత్ నమాజ్‌లు చేయరాదు.ఇమామ్‌లు ఈద్-ఉల్-ఫితర్ గురించి ఉపదేశించి నియమాలు వివరిస్తారు. నమాజ్ అనంతరం ఖుద్బాను పఠిస్తారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొంటారు.

ముస్లింలకు ప్రముఖుల శుభాకాంక్షలు

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలోని ముస్లిములకు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రి వేములప్రశాంత్‌రెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి కలెక్టర్లు రాజీవ్‌గాంధీ హన్మంతు, జితేశ్ వీ పాటిల్‌తో పాటు ఇన్‌చార్జి సీపీ ప్రవీణ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిములు చేపట్టిన ఉపవాసదీక్షల పుణ్య ఫలంతో రాష్ట్రం, జిల్లా మరింత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు.అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని కోరారు.ఈద్-ఉల్-ఫితర్ నమాజ్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.

నేడు నల్లగొండకు రానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్




రాష్ట్ర రోడ్లు, భవనాలు, సిని మాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం నల్గొండ పట్టణానికి రానున్నారు. హైద రాబాద్ బంజా రాహిల్స్‌లోని నివాసం నుంచి ఉదయం 6:30గంటలకు బయలుదేరి 8:30 గంటలకు నల్లగొండ పట్టణానికి చేరుకుంటారు. పట్టణంలోని రంజాన్ సందర్భంగా ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొంటారు. అనంతరం పట్టణంలోని పలువురు ముస్లిం ముఖ్య కార్యకర్తల ఇళ్లను సందర్శించి వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తారు.

ముస్లిం ప్రజలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు

- శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



ముస్లిం సోదరి, సోదరులందరికీ తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా నిలిచిందన్నారు.ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లిములంతా ఆనం దంగా జరుపుకొని అల్లా దీవెనలను అందు కోవాలని ఆకాంక్షించారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిములు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల ందరితో ఇంటిల్లిపాది సంతో షంగా జరుపుకోవాలని సూచించారు.

సహని మెడికల్ దుకాణం ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని వాసవినగర్‌లో కనుకు నితిన్ ఏర్పాటుచేసిన సహని మెడికల్ జనరల్ స్టోర్ దుకాణాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం చర్యలు తప్పవు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



రాజకీయ పార్టీల సభలు,సమావేశాలు, ర్యాలీలు నిర్వహించినప్పుడు వ్యక్తుల మధ్య వివిధ వర్గాల్లో మత పరమైన,కులం, భాషా ఆధారంగా రెచ్చగొట్టడం మరియు ఎవరైనా సరే ఒక వ్యక్తిని ఫలానా అభ్యర్థికే బలవంతంగా ఓటు వేయమనటం చేస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం చర్యలు తప్పవని ఎస్పీ చందనా దీప్తి బుధవారం తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం రాజకీయ పార్టీల నాయకులు సభలు, ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు మీటింగులు గానీ ర్యాలీలు గానీ నిర్వహించే సమయంలో భారతీయ పౌరుల్లో, వివిధ వర్గాల్లో మతపరమైన, తెగ, కులం, వర్గం, లేదా భాషా పరమైన అంశం ఆధారంగా దాన్ని రెచ్చగొట్టడం లేదా రెచ్చగొట్టడానికి ప్రేరేపించడం, ప్రయత్నించటం లేదా శత్రుత్వాన్ని పెంచడం, విద్వేషాన్ని రెచ్చగొట్టడం చేయడం నేరమన్నారు. ఇతర రాజకీయ పార్టీలు, ఎవరైనా సరే ఒక వ్యక్తిని ఫలానా అభ్యర్థికే ఓటు వేయాలని బలవంతం చేయటం లేదా చట్టం తెలిసినట్టుగా కాకుండా వేరే విధంగా ప్రవర్తించడం, నేరంగా పరిగణిస్తామని పేర్కొన్నారు.పై నిబంధనలు ఉల్లంఘిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ఐపీసీ సెక్షన్స్ 153A, 171E, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్స్ 123(3)(ఏ), 125 సెక్షన్,ఇతరచట్టాల ఉల్లంఘన కింద కేసులు నమోదు చేస్తామన్నారు.

జహంగీర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉన్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 35 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ రైతుల, కూలీల, మహిళల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపించాలని కోరారు.అవకాశవాద, అవినీతికరపార్టీల అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి, కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలనికోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాలమాకుల అర్జున్, బొబ్బలి వెంకట్‌రెడ్డి, దామరోజు పోతులూరి, గుండెబోయినసాయి, చొప్పరి నాగపణి, కర్నెకంటిలింగయ్య, జ్యోతి, బొబ్బలియశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిములకు రంజాన్ కిట్ పంపిణీ

నవతెలంగాణ-కేతేపల్లి



కేతేపల్లి మండలంలోని కేతేపల్లి గ్రామంలో నేడు జరుపుకోనున్న రంజాన్ పండుగను పుర స్కరించుకొని కేతేపల్లి గ్రామానికి చెందిన టీపీసీసీ ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి యూసుఫ్ జానీ తండ్రి క్రీస్తుశేషులు అబ్బాస్ అలీ పేరు మీద బుధవారం షిర్‌కుర్మా సేమియా షుగర్ కిట్‌లను పేద ముస్లింలకు మహమ్మద్ షహజాది బేగం ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు ఎండి యూసఫ్ జానీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూసుఫ్ జానీ మాట్లాడుతూ ముందు భవిష్యత్తులో కొన్ని సహాయ కార్యక్రమాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కేతేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య, గ్రామశాఖ కోట శ్రీనివాస్, మొహమ్మద్ అబ్బాస్, ఎస్‌కె.నుమాన్, ఎస్‌కె చాంద్‌బీ, మహమ్మద్ అబుబక్కర్ సిద్దిక్,సలీమా, ఆఫీస్‌బాయ్, షేక్‌లతీఫ్‌నజీమా, షేక్‌లతీఫ్, హుస్సేన్, పాల్గొన్నారు.

ఘనంగా నరేందర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్



పీఏసీఎస్ డైరెక్టర్, మర్రూరు గ్రామ మాజీ సర్పంచ్ నకిరేకంటి నరేందర్ జన్మది నోత్సవాన్ని పురస్క రించుకొని ఎమ్మెల్యే వేములవీరేశం కేక్‌కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదగోని కొండయ్య, కొమ్మనబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీసీకెమెరాల ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నేర నియంత్రణ మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత చాలా అవసరమని,జిల్లాలో అన్ని ప్రాంతాలలో ప్రతి చోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అప్పుడే నేర నియంత్రణకు అరికట్టవచ్చని ఎస్పీ చందనా దీప్తి బుధవారం తెలిపారు.జిల్లాపరిధిలోని పోలీసు శాఖ తీసుకుంటున్న సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరిస్తూ ప్రతి గ్రామాలలో, పట్టణాలలో, వ్యాపార సముదాయాలు, రహదారి కూడలిలో సీసీకెమెరాలను ఏర్పాటు చేసేలా దాతలు ముందుకురావాలన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీకెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని, వీటిని ప్రతి ప్రాతంలో ఏర్పాటు చేయడం ద్వారా నేరరహిత సమాజాన్ని నిర్మించడంలో సీసీ కెమెరాలు కీలకంగా మారుతున్నాయని,అనేక కేసులును ఛేదించడంలో, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, ఇతర నేరాలు జరిగినప్పుడు సీసీకెమెరాల ద్వారా నిందితులను గుర్తించి బాధితులకు న్యాయం చేయడం జరిగిందన్నారు.

మొబైల్ యాప్ ద్వారా చేసిన అడ్మిషన్ రిజిస్ట్రేషన్లు చెల్లవు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

కేంద్రీయ విద్యాలయ సంఘటన్ సూచనల ప్రకారం, మొబైల్ అప్ ద్వారా చేయు అడ్మిషన్స్ రిజిస్ట్రే షన్స్ చెల్లవని, కేయూఎస్ ఆన్‌లైన్ పోర్టల్ kusonlineadmission. kus.gov.in ద్వారా చేయు రిజిస్ట్రేషన్స్ మాత్రమే చెల్లుతాయని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా కేంద్రీయ విద్యాలయ నల్గొండ నందు బాలవాటిక -3 యూకేజీ, ఒకటవ తరగతిలో అడ్మిషన్‌ల గడువు ఈనెల 15తో ముగు స్తుందని పేర్కొన్నారు. సెలక్షన్ లిస్ట్ ఈనెల 22వ తేదీన ప్రకటిస్తామని తెలిపారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



రంజాన్ మాసం సందర్భంగా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం బుధవారం, ఎంపీటీసీ కర్రే విజయ వీరయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కర్రే వీరయ్య మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ పవిత్రమైన మాసమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముస్లిం సోదరులకు అన్ని విధాల న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అలీముద్దీన్, జహంగీర్, అక్బర్, కర్రె పెద్దోళ్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కందికంటి నడిపి చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ. 15 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు బచ్చుపల్లి భుజంగరావు, గొడ్డేటి సైదులు యాదవ్, మాజి ఉపసర్పంచ్ చింతల శ్రీనుయాదవ్, నాయకులు పోలగోని రాములు,పెరుమాళ్ల నాగయ్య, బచుపల్లి మునీందర్‌రావు, బుల్లెడ్డు లక్ష్మయ్య, గాదరి రాఘవులు, పెద్దమేతరి వెంకన్న, కందికంటి లింగయ్య, కందికంటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూరు మండ లానికి చెందిన మేడి ఇద్దయ్య, పాపులు తన మనవరాలుతో కలిసి మిర్యాలగూడలోనే తన కుమార్తె వద్దకు వెళ్తున్న కారు నార్కట్ పల్లి-అద్దంకి హైవే కుక్కడం గ్రామ సమీపంలో ప్రమా దానికి గురై నుజ్జు నుజ్జైంది. ఇదే సమయంలో అటుగా వెళుతున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ గమనించి వెంటనే ప్రమాదంలో కారులో ఇరుక్కుని ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వారిని కారు అద్దాలు పగలగొట్టి బయటకు తీశారు. వారికి కాస్త మంచినీరు తాగించి ఆంబులెన్స్‌లో మిర్యాలగూడలోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు.

'సైబర్‌మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికావొద్దు'

నవతెలంగాణ-కోదాడరూరల్



సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురికావొద్దని రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండ లపరిధిలోని నెమలిపురి గ్రామం లోని గురుకుల కళాశాలలో పోలీసుకళాబృందం అధ్వర్యంలో ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళల రక్షణపై పటిష్ఠంగా పని చేస్తున్నామని,గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా శాంతిభద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కారం చేసు కోవాలన్నారు. చట్టాలను చేతుల్లోకి తీసుకోకుండా వాటిని గౌరవించి పోలీస్ వారికి తెలియ జేయాలన్నారు. ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసు కోవా లన్నారు. సోషల్‌మీడియాలో ఎవరినైనా ఉద్దేశించి అభ్యంతరకరమైన పోస్టులు పెట్టరాదన్నారు.వ్యక్తిగత వివరాలు, బ్యాంక్‌ఖాతా, ఏటీఎంకార్డు వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలియజేయొద్దన్నారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీనెంబర్‌కు ఫిర్యాదుచేయాలన్నారు.అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలన్నారు.పోలీసుల కళాబృందం వారు సాంస్కృతిక, జానపద కార్యక్రమాలతో సామాజికఅంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గురుకులకళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బి.కవితారాణి, సూర్యాపేట షీటీంకానిస్టేబుల్ శివరాం, పోలీస్ సిబ్బంది, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివరావు, కానిస్టేబుల్ వెంకట్‌నారాయణ, చంద్రశేఖర్, శ్రీనివాస్, పోలీస్‌కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపి,నాగార్జున, కృష్ణ, చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఉత్సవ కమిటీకి సన్మానం



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాటుచేసిన అంబేద్కర్ ఉత్సవ కమిటీలో బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచుపల్లి గంగాధర్‌రావు అనుచరులు ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా జిల్లా ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా జిల్లా సంపత్ ఎన్నిక కావడంతో వారిని బీజీఆర్ ఘనంగా సన్మానించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించే అన్నదానానికి పూర్తి ఖర్చులు తానే భరిస్తానని హామీ ఇచ్చారు.ఆయన వెంట బీజీఆర్ సైన్యం ప్రతినిధులు బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగురుజు రాధాకృష్ణ, కోటి, కృష్ణ ఉన్నారు.

రేపు రక్తదాన శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్



ఏప్రిల్ 13న నల్లగొ ండలోని అంబేద్కర్ భవన్‌లో జరిగే రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని కేవీపీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటె పాక కృష్ణ కోరారు. బుధవారం స్థానిక నర్రా రాఘ వరెడ్డి భవనంలో ఫూలే, అంబేద్కర్ జన జాతర సందర్భంగా రక్తదాన శిబిరం కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11న మహాత్మ జ్యోతిబాపూలే, 14న అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వంటెపాక వెంకటేశ్వర్లు, చిలుముల రామస్వామి, ఏర్పుల రాజేశ్వర్, ఆకుల భాస్కర్, వంటెపాక అంబేద్కర్, గుడుగుంట్ల బుచ్చిరాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన నారబోయిన రవి



- భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-మునుగోడు

భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నివాసంలో భువనగిరి పార్లమెంట్ సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రతి కార్యకర్త కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోను గడపగడపకు చేరే విధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 17 చెంపి స్థానాలకు 17 స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థుల గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పట్టుదలతో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నాలుగు లక్షల మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు.ఆయన వెంట జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, మునుగోడు వైస్ఎంపీపీ అనంత వీణస్వామిగౌడ్ తదితరులు ఉన్నారు.

గోవులు తరలిస్తున్న వాహనం పట్టివేత

నవతెలంగాణ-మునగాల



గోవులను కబేలాకు తరలిస్తున్న వాహ నాన్ని బుధవారం మునగాల పోలీసు లు పట్టుకున్నారు. ఎస్ ఐ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బొలోరో వా హనంలో గోవులను హైదరాబాద్ కు తరలిస్తుండగా స్థానిక ప్రభుత్వ వైద్య శాల ఎదురుగా నేషనల్ హైవే 65 పై పోలీసులు అడ్డగించారు. సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, కోదాడ నుండి బొలెరో గూడ్స్ వ్యాన్ క్యాబిన్లో 9 గోవులను బంధించి రహ స్యంగా గోవాద హైదరాబాదు తరలి స్తున్నారని చెప్పారు.పోలీసులను చూసి వాహన డ్రైవర్ మరొక ఇద్దరు వ్యక్తు లు వాహనాన్ని నిలుపుదల చేసి పారి పోతుండగా స్థానిక పోలీసులు వెంబ డించి పట్టుకొన్నారు. వాహనాన్ని స్టా నిక పోలీస్ స్టేషన్ కు తరలించి బొలెరో గూడ్స్ వాహనం తాళాలు తెరిచిచూడగా అందులో బంధించి ఉన్న తొమ్మిది గోవులు గుర్తించారు. సంబంధిత అధి కారులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నా మని స్థానిక ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
గురువారం | ఏప్రిల్ 11. 2024 | www.navatelangana.com

పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ తిరుమలగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిసోజు నరేష్ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఎమ్మెల్యే మందుల సామేలు పుట్టినరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అధ్యక్షులు నరేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ శాగంటి అనసూయ రాములు, తుంగతుర్తి నియోజకవర్గ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్,నాయకులు గిలకత్తుల రాము గౌడ్, ఎల్సోజు నవీన్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలో మినీస్టేడియం ఎదురుగా ఎంపిఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని బుధవారం నిర్వాహకులు ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ నాణ్యమైనధాన్యం తెచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు యాస సాం బారెడ్డి, రైతులు తీగల మల్లారెడ్డి,నాగం సుధీర్‌రెడ్డి, దేవిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, గూడెం వెంకరెడ్డి, జక్కుల శంభయ్య రైతులు పాల్గొన్నారు.

విద్యార్హతల్లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

- డీఎంహెచ్‌ఓ కోటాచలం

నవతెలంగాణ-కోదాడరూరల్



జిల్లాలో ఎవరైనా విద్యార్హతలు లేకుండా తప్పుడు డిగ్రీలు చదివినట్లు బోర్డులు పెట్టి వైద్యం నిర్వహిస్తున్నట్టయితే కఠినంగా వ్యవహరిస్తామని అవసరమైతే పోలీసు కేసులు పెట్టి నిరోధిస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం హెచ్చరించారు.బుధవారం పట్టణంలో ఆకస్మికంగా పలు ఆస్పత్రుల్లో తనిఖీలు నిర్వహించి మాట్లాడారు.ఇతర దేశంలో చదివి ఎండి అని విద్యార్హత బోర్డులు పెట్టిన పలుప్రయివేట్ ఆస్పత్రుల్లో తనిఖీ నిర్వహించి విద్య అర్హత బోర్డులను తొలగించారు.స్థానిక న్యూ నాగార్జున ఆసుపత్రిలో డాక్టర్లు అర్హతలు లేకుండా వైద్యం నిర్వహిస్తున్నట్లు తెచ్చుకొని ఆస్పత్రిని సీజ్ చేశారు.సాకేత్ కృష్ణ ఆస్పత్రిలో అర్హతలేని జి నాగేశ్వరరావు మందుల పంపిణీ చేస్తున్నట్లు, ఈ మెడికల్ హాల్ యాదగిరి ఫార్మాసిస్టు పేరుమీద రిజిస్టర్ అయి ఉన్నట్లు ఇతనే మందుల పంపిణీ చేయాల్సి ఉండగా అతని స్థానంలో అర్హతలు లేని వ్యక్తి మందులు పంపిణీ చేస్తున్నట్టు గుర్తించారు.ఈ విషయం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు.ప్రతి ఆస్పత్రిలో విధిగా రేట్లు ప్రదర్శించాలని, ఆస్పత్రుల్లో పనిచేస్తున్న డాక్టర్ల వివరాలు , సిబ్బంది వివరాలు ప్రదర్శించాలని ఆదేశించారు.వరైతే ఈ నిబంధనలు అతిక్రమించిన వారికి నోటీసులు అందజేసి సంజాయిషీ వివరణ కోరుతున్నామన్నారు.భారత వైద్య మండలి, తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో విధిగా రిజిస్టర్ చేసుకోవాలని చేసుకోనట్లయితే వారి ఆస్పత్రులను మూసివేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపజిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎండి నిరంజన్, జిల్లా వ్యాధి నిరోధకటికల అధికారి డాక్టర్ పి.వెంకటరమణ, జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ జి.చంద్రశేఖర్, జిల్లా మీడియా అధికారి ఏ అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.



'ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు'

నవతెలంగాణ-మద్దిరాల

ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినా, గ్రామాల్లో గొడవలు సృష్టించాలని ప్రయత్నం చేసినా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై మధునాయుడు హెచ్చరించారు. బుధవారం తుంగతుర్తి సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల ంలోని మండలంలోని కుక్కడం, గుమ్మడవెల్లితో పాటు మండలకేంద్రంలో సీఏపీఎఫ్ భద్రతాబలగాలతో కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై నాగయ్య, వివిధ పార్టీల నాయకులు, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలప్రగడ అనురాధకు పితృవియోగం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు తండ్రి రాపోలు నరసయ్య బుధవారం మరణించారు. వారి పార్థివ దేహానికి మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి,పీసీసీ సభ్యులు



గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరిగోవర్ధన్, పెద్దబోయినఅజయ్,కొండ రాజు, తుంగతుర్తి సొసైటీ వైస్‌చైర్మెన్ మోడెం శ్రీలత ఉపేందర్ పాల్గొన్నారు.

నిరుపేద ముస్లిములకు రైస్‌బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేట

ముస్లిము లు జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య బుధవారం నిరుపేద ముస్లిం కుటుంబాలకు రైసం-బ్యాగులను రంజాన్ కానుకగా సహాయం చేశారు. ఈ మేరకు ఆవాజ్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్ స్థానిక 40 వ వార్డు చంద్రన్నకుంట మసీదు సమీపంలోని తన నివాసంలో 80 మంది పేద ముస్లింలకు రైస్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



జహంగీర్ మాట్లాడుతూ తాము అడిగిన వెంటనే పేద ముస్లిములకు బియ్యం ఇచ్చిన ఇమ్మడి సోమనర్సయ్యకు ధన్యవాదాలు తెలిపారు.తమకు సహకరించిన జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ సైదులు, అబ్దుల్ అజీజ్, సయ్యద్ షౌకేత్, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ముస్లిమ్స్ సోదరులందరికీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యలమకంటి సోమయ్య బుధవారం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.పవిత్ర మాసానికి ప్రతిక రంజాన్ నెల అన్నారు. ముస్లిం సోదరులు పవిత్రంగా ఉపవాసాలు ఉండి రంజాన్ వేడుకలు నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు..

నేడు ఈద్ ఉల్‌ఫితర్

- ముగిసిన ఉపవాస దీక్షలు
- ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

నవతెలంగాణ-సూర్యాపేట

శుభప్రద, పుణ్యఫలాల పవిత్రరంజాన్ మాసంలో నెలరోజుల ఉపవాస దీక్షలు ముగిశాయి.బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ముస్లిములు తమ ఉపవాసదీక్షలను విరమించారు.నెల రోజుల ఉపవాస దీక్షలు, నమాజులు, తరావి నమాజులతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.గురువారం జిల్లావ్యాప్తంగా ముస్లిములు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్)ను ఘనంగా జరుపుకోనున్నారు.ప్రత్యేక నమాజ్‌ల కోసం జిల్లాలోని 250 మజీదులు 70 ఈద్గాల వద్ద అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

తఖ్బీర్ పట్టించాలి

ఈద్ నమాజ్ కోసం ఈద్గాకు వెళ్లేటప్పుడు అల్లాహు అక్బర్-అల్లాహు అక్బర్ ,లాయి లా హా ఇల్లల్లాహు వల్లాహు, వల్లాహు అక్బర్- అల్లాహు అక్బర్ వల్లీల్లా హిల్‌హాందు అని తఖ్బీర్ ను తప్పసరిగా పఠించాలి.అంతేగాక ఈద్గాకు వెళ్లేటప్పుడు ఒక దారిన వెళ్లి వచ్చేటప్పుడు మరోదారిలో రావడం ఉత్తమం.అది కూడా కాలినడకన వెళ్లి రావడం అధికపుణ్యం లభిస్తుంది.పురుషులతో పాటు పిల్లలు ఈద్గాకు వెళ్ళి ఈద్ నమాజ్ లో పాల్గొనడం సున్నతని మతపెద్దలు పేర్కొంటున్నారు.

ఈదుల్ఫితర్ నమాజ్ ప్రత్యేకం


మిగతా రోజుల కంటే ఈదుల్ ఫితర్ నమాజ్ ప్రత్యేక సమయంలో చేస్తారు.సూర్యుడు ఉదయించిన రెండు ,మూడు గంటల తర్వాత నమాజ్ను ప్రారంభిస్తారు. ఈదుల్ఫితర్ నమాజ్‌కు ముందుగానీ తర్వాతగానీ ఎలాంటి సున్నత్ నమాజులు చేయరాదు.ఇమాం ఈదు ఉల్ పీతర్ నియమాలు వివరిస్తారు. నమాజు అనంతరం ఖుదుబా పఠిస్తారు.

పాటించాల్సిన నియమాలు

ఫిత్రా దానము నమాజ్ కంటే ముందే చెల్లించాలి. అనంతరం ఈద్గాకు వెళ్లాలి. పండగ రోజు కొత్త బట్టలు లేదా ఉన్న వాటిలో మంచి దుస్తులు ధరించాలి. నమాజ్ కంటే ముందు ఏదైనా షీరు?ర్మా (సేమ్యా) లేదా తీపి పదార్థం తిని బయల్దేరడం అనేది మహమ్మద్ ప్రవక్త (స.అ.స) కాలం నుండి సంప్రదాయంగా వస్తుంది. నమాజ్ కోసం అజాన్, అఖమతు ఉండదని నమాజ్ కంటే ముందే ఈద్గాకు చేరుకోవాల్సి ఉంటుంది .పండగ నమాజ్‌కు వెళ్లలేని వృద్ధులు, ఏదేని కారణం చేత ఈద్గాకు వెళ్లకపోయినా వారు ఒంటరిగానే రెండు రకాతుల నమాజు చేసుకోవాలి.ఒకవేళ వర్షం కురిసినట్లయితే మజీదులలో నమాజ్ చేయవచ్చు. పండగ రోజు ఉపవాసం(రోజా) నిషిద్ధమని మతపెద్దలు పేర్కొంటున్నారు .నమాజు పూర్తయిన తర్వాత పరస్పరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం అనవాయితీగా వస్తుంది.

ప్రవక్త సూచనలు


విజ్ఞాన అన్వేషణలో ఎంత దూరమైనా వెళ్లండి భూమి చివరికైనా వెళ్ళండి కానీ జ్ఞానాన్ని ఆర్జించిండని ప్రవక్త చెప్పడం జరిగింది. మీరు చెడును చూస్తే చేతితో ఆపండి అదికాకపోతే నోటితో ఆపండి అది వీలు కాకపోతే మనస్సులోనే అసహ్యించుకోవాలని ప్రవక్త సూచిస్తున్నారు. అదే విధంగా ఈర్ష్యకు దూరంగా ఉండాలని నిప్పు కట్టెలను కాల్చినట్లు ఈర్ష్యా సత్కార్యాలను భస్మీపటలం



చేస్తుందని పేర్కొన్నారు. హింసా దౌర్జన్యాలు పరిష్కారమార్గాలు కానే కావని ప్రగతికి మన ఉనికికి ప్రమాదాలని హెచ్చరించారు.మంచికి దైవభక్తికి సంబంధించిన పనుల్లో అందరితో సహకరించాలని పాపకార్యాల్లో, అత్యాచారాల్లో సహకరించవద్దని సూచించారు.

జిల్లాలో ఏర్పాట్లు పూర్తి

రంజాన్ పండుగ సందర్భంగా జిల్లాలోని పలుచోట్ల మజీదులు, ఈద్గాలను



అలంకరించారు.జిల్లాలో దాదాపుగా రెండొందలకు పైగా మసీదులు ఉన్నాయి.అదేవిధంగా ఈద్గాలు కూడా 70కు పైగా ఉంటాయి.ముస్లిములు పండుగను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. ప్రార్థనల్లో ముస్లిములు పెద్దఎత్తున పాల్గొనున్నారు.ఇందుకుగాను ప్రత్యేక ఏర్పాట్లను కమిటీవారు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వపరంగా అన్ని ఈద్గాలలో షామియానాలు నీటివసతి లాంటి పలు ఏర్పాట్లను చేస్తున్నారు.ప్రధానంగా జనగామ క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న ఈద్గా వద్ద మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో షామియానాలు, కుర్చీలు, నీటివసతి తదితర ఏర్పాట్లను చేస్తున్నారు.ఈద్గా అన్ని హంగులతో ముస్తాబు అవుతుంది.అదేవిధంగా జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో జనగామ క్రాస్‌రోడ్డు నుండి ఈద్గావరకు పోలీసు బందోబస్తు నిర్వహించనున్నారు.వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు.నేటి ఈదుల్ ఫితర్ పండుగ నమాజ్కు ఈద్గా వద్దకు అన్ని పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో ఒకరిరొకరు ఆలింగం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

రంజాన్ పవిత్ర మాసం.. అక్తర్ మౌలానా

రంజాన్ పవిత్ర మాసం అని ఉపవాస దీక్షలు చేపట్టడం వల్ల ఆరోగ్యంగా ఉంటుంది.ఎంతో పుణ్యం లభిస్తుంది.మానసిక ప్రశాంతత కలుగుతుంది. ప్రార్థన ద్వారా ఏకాగ్రత పెరుగుతుంది.పండగపవిత్రత తెలుస్తుంది. భక్తిభావం అందడంతో పాటు నిష్ఠగా దీక్షలు చేస్తే కోరికలు నెరవేరుతాయి.ముప్పై రోజుల పాటు ఉపవాసదీక్షలో ఉన్న ముస్లిం సోదరుల పాపాలు ప్రక్షాళన కావడంతోపాటు నీతి, నిజాయితీతో కూడిన జీవితాన్ని గడుపుతారు. అల్లా కూడా రంజాన్ మాసంలో భక్తులు కోరిన కోరికలను నెరవేరుస్తారు.ఎంతో పవిత్రతో కూడిన మాసం బుధవారం ముగిసింది.గురువారం జరిగే రంజాన్ పండుగ సందర్భంగా జనగాం క్రాస్‌రోడ్డు వద్ద గల ఈద్గాలో ఉదయం పది గంటలకు జరిగే ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ లో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కబ్జాకు గురవుతున్న కోదాడ పెద్దచెరువు

- దర్జాగా చెరువును ఆక్రమించుకునేందుకు యత్నం
- మట్టి పోసి చదును చేసి కలుపుకునే ప్రయత్నం
- అధికారులు స్పందించకుంటే చెరువు

కనుమరుగయ్యే ప్రమాదం

నవతెలంగాణ-కోదాడరూరల్



వేసవి కావడంతో భూగర్భజలాలు అడుగంటడంతో చెరువులు ఎండిపోతున్నాయి. ఇదే క్రమంలో కోదాడ పెద్ద చెరువు సైతం పూర్తిగా ఎండిపోవడంతో, అక్రమార్కులకు వరంలా మారింది. దీంతో పెద్ద చెరువుకు సంబంధించిన మత్స్య శాఖ సంఘం సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అక్రమంగా చెరువు మట్టిని తవ్వి అంచుల వెంబడి పోస్తూ గజాల కొద్ది ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. పట్టణంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో అక్రమార్కులు చెరువలను ఆక్రమిస్తున్నారు. ఇప్పటికే వందల ఎకరాల భూమిని కబ్జా అయినది.పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని టిడిపి కార్యాలయ పరిసర ప్రాంతంలో అక్రమార్కులు చెరువును కబ్జా చేసేందుకు మట్టి పోసి చదను చేశారు. దీంతో సుమారు 200 గజాల మేర చెరువును ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారులు స్పందించి పెద్ద చెరువు ఆక్రమణకు గురికాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. చెరువు చుట్టూ రింగ్ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మండుటెండల్లోనే ఉపాధి పనులు

- కూలీలకు వసతులు కరువు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

జాతీయ ఉపాధి హామీచట్టంలో రోజువారి వేతనాన్ని కేంద్ర ప్రభుత్వం పెంచడంతో మండుటెండలను లెక్కచేయకుండా కూలీలు పనులకు పోటెత్తుతున్నారు. మండలంలో 29 గ్రామ పంచాయతీలలో పెద్ద ఎత్తున ఉపాధి పనులు జరుగుతున్నాయి. ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. పని చేసే చోట వారికి అవసరమైన వసతులు కల్పించకపోవడం వలన కూలీలు ఇబ్బందిపడుతున్నారు. మండుటెండల్లో చెమటోడుస్తున్న కూలీలకు కనీససౌకర్యాలను కల్పించకపోవడం, పని ప్రదేశాల్లో నీడ లేకపోవడంతో వారు రోజంతా ఎండలోనే ఉండాల్సిన వస్తుంది.టెంట్లు లేదా గుడారాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చిన అవి ఎక్కడ అమలు కావడం లేదు.పారలు, గడ్డపారలు, కొన్నేండ్ల నుండి ప్రభుత్వం సమకూర్చకపోవడంతో కూలీలు వాటిని తెచ్చుకుంటున్నారు.పని సందర్భంగా గాయపడిన అస్తవ్యస్తతకు గురైన వారికి ప్రాథమికచికిత్స అందుబాటులో లేదు.గతంలో కిట్లు సమకూర్చాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన అమలు కావడం లేదు. మరోవైపు కూలీలకు మంచినీటి కొరత తీవ్రంగా ఉంది.పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా సీతక్క ప్రమాణం చేసిన తర్వాత ఉపాధికూలీలకు మంచినీటి వసతిని స్థానిక గ్రామపంచాయతీలు సమకూర్చేందుకు ఉద్దేశించిన దస్త్రంపై తొలిసంతకం చేశారు.కానీ దీన్ని అమలు చేయడంపై అధికారులు దృష్టి సారించడం లేదు.దీంతో కూలీలు నిత్యం వడదెబ్బకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు ఉపాధి కూలీలకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.



నేటి నుండి కంఠమహేశ్వర ఉత్సవాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో నూతనముగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర సురమాంబల నూతన దేవాలయ ప్రారంభోత్సవ ఉత్సవాలు నేటి నుండి ప్రారంభవనున్నాయి. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ సందర్భంగా గ్రామములో నియమ నిబంధనలు పాటిస్తూ భక్తి భావము కలిగి ఉండుట కొరకు గౌడ కులస్తులు మాల ధరించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ మేకపోతుల జానయ్య, వైస్ చైర్మెన్ అవిరేసి ప్రవీణ్ ఇరువురు మాట్లాడుతూ గ్రామంలో గౌడ కులస్తులు నూతనంగా నిర్మించిన దేవాలయ ప్రారంభోత్సవ ఉత్సవాలు నేటి నుండి 14వ తారీఖు ఆదివారం వరకు కొనసాగుతాయని ఇందులో భాగంగా గణపతిహోమం, పుణ్యవచనం, గోపూజ, రక్షాబంధనము, దీక్షధారణ, యాగశాల ప్రవేశం, సర్వతోభద్ర మండల ఆరాధనలు, పంచగవ్య ప్రశాసనం, మొదలగు కార్యక్రమాలను భక్తి భావంతో నియమ నిబంధనలతో జరుపుటకు గ్రామంలో గౌడ కులస్తులు మాలాధారణ చేయడం జరిగిందని వారు తెలిపారు. నూతన దేవాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు గ్రామ ప్రజలను, గౌడ కులస్తులను కోరారు. వేద పండితులు ఇరువంటి రామయ్య, వెంకటరమణ, సత్యనారాయణ పండితులచే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా కోడిపుంజు, గణపతి, కౌండిన్య మహర్షి, వనం మైసమ్మ, రేణుక ఎల్లమ్మ, పోతురాజుల విగ్రహాలను గ్రామానికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో పొట్లపహాడ్ గ్రామ పెద్దగౌడ్ మేకపోతులరామదాస్, మాజీ ఉపసర్పంచ్ మేకపోతుల వెంకటేశ్వర్లు, దేవాలయ వైస్‌చైర్మెన్ మేకపోతుల నవీన్, కోశాధికారులు గూడపూరి సైదులు, మేకపోతుల సైదులు, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.



తేజ పాఠశాల విద్యార్థుల రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని తేజ టాలెంట్‌స్కూల్ విద్యార్థులు రంజాన్ పండుగ సందర్భంగా వినూత్నరీతిలో రంజాన్ శుభాకాంక్షలు బుధవారం తెలిపారు.విద్యార్థులు రంజాన్ పండుగ సందర్భంగా ఈద్ ముబారక్ పేరుతో కూర్చొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం అప్పారావు, సెక్రెటరీ సంతోష్‌కుమార్, రామ్మూర్తి సోమనాయక్, నవ్య, రఘాన్సీ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఎలక్ట్రికల్ వర్క్‌షాప్ దగ్ధం

నవతెలంగాణ-నూతనకల్

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఎలక్ట్రికల్ వర్క్‌షాప్‌దగ్ధమైన సంఘటన మంగళవారం రాత్రి మండలపరిధిలోని దిర్శనపల్లి అడ్డరోడ్డు వద్ద చోటుచేసుకుంది.స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీ లక్ష్మీ ప్రియ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వర్క్‌షాపు యజమాని గంట మధుసూదన్ దుకాణంలో దినసరి చర్యలో భాగంగా దుకాణాన్ని మూసివేసి ఇంటికి వెళ్లారు.బుధవారం ఉదయాన్నే వచ్చి చూసేసరికి దుకాణంలో గల ఎలక్ట్రికల్ సామాన్లు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. ఈ ఘటనలో సుమారు లక్ష రూపాయల విలువగల వస్తువులు, మిషను,కటింగ్ మిషన్లు, టెక్స్ బేరింగ్‌లు కాలిపోయి నష్టం వాటిల్లిందని బాధితులు రోధిస్తున్నారు.





జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ రూ.25 వేల విరాళం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారంమండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జహంగీర్ నామినేషన్ ఫీజుకు అయ్యే రూ.25 వేలను సూర్యాపేట పట్టణ కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడిలక్ష్మీనారాయణ, జర్నలిస్టుసంఘం జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్యయాదవ్, సూర్యాపేట ప్రముఖ వ్యాపారులు నరేంద్రునివిద్యాసాగర్ లు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి సమక్షంలో నగదు అందజేశారు.ఈ సందర్భంగా వారిని చెరుపల్లిసీతారాములు అభినందించారు.ప్రతి కార్యకర్తా ముందుండి నడిపించాలని, ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

గోశాలకు దాతలు గడ్డిని అందించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడకు సమీపంలో ఉన్న పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవాలయం వద్ద ఉన్న గోశాల పశువులకు మేత కొరత ఏర్పడిందని భక్తులు దాతలు ముందుకు వచ్చి గోశాల పశువులకు అవసరాన్ని అందించాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గోశాల వద్ద గడ్డిని తీసుకువచ్చి అమ్మ వారి ఆశీస్సులు పొందాలని దీనికి సంబం ధించిన వివరాలకు 99499325Sకు సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | ఏప్రిల్ 11, 2024 | www.navatelangana.com

వెంకటేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం



నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రేణిగుంట రెవెన్యూ పరిధిలోని సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం విశేష పూజలు జరిగాయి. ఉదయం సుప్రభాత సేవ అనంతరం ఉగాది పచ్చడ వితరణ జరిగింది. సాయంత్రం పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులతో పాటు ఆలయ ట్రస్ట్ సభ్యులు కూర కళ్యాణి బద్రీనాథ్, కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, సూది రెడ్డి కళావతి నాగిరెడ్డి, గొట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసరావు ఇతర భక్తులు పాల్గొన్నారు.

వరకట్నం వేధింపుల కేసులో ముగ్గురికి 10 ఏండ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

వరకట్నపు వేధింపుల కేసులో ముగ్గురికి 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటూ రూ.1 వెయ్యి చొప్పున జరిమానా విధిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా శేషన్స్ కోర్టు తీర్పునిచ్చింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు.. మండలంలోని జనగాం గ్రామానికి చెందిన సయ్యద్ షరీఫ్, సయ్యద్ మౌలానా, సయ్యద్ ఫాతిమాలు 2019లో తన కోడలును అదనపు కట్నం కోసం వేధించడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం జిల్లా స్టేషన్ కోర్టు జడ్జి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటూ ఒక వెయ్యి చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు.

సీఎం సమావేశం ఉద్దేశమేంటో ..?

- రాజగోపాల్‌రెడ్డి ఇంట్లో రేవంత్‌రెడ్డి సమావేశంపై ప్రజల్లో చర్చ
- అంతరాలు పోగొట్టుకునేందుకా ? అభ్యర్థిని గెలిపించుకునేందుకా ?
- అయోమయంలో పార్టీ కార్యకర్తలు



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

హైదరబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి ఇంట్లో సీఎం రేవంత్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ అత్యవసర సమావేశం ఆవశ్యకత ఏమిటని పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పీసీసీ అధ్యక్షునిగా ఎన్నికైన మొదటి నుంచి రేవంత్ రెడ్డిని వ్యతిరేకిస్తున్న రాజగోపాల్ రెడ్డి ఇంట్లోనే ఆయన సమావేశం నిర్వహించడానికి గల ప్రధాన కారణాలు ఏమిటి అని చర్చ జరుగుతోంది. తనకు అత్యంత మిత్రులుగా ఉన్న భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకునే ఎత్తుగడలో భాగంగానే ఈ సమావేశం నిర్వహించారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని గెలుపొందిన ఎమ్మెల్యేలు అత్యధికులు రాజగోపాల్ రెడ్డికి సన్నిహితంగా ఉండడంతో తన మిత్రుడు కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు సహకరిస్తారా లేదా అనే అనుమానంతోనే రాజగోపాల్ రెడ్డి ఇంట్లోనే సమావేశం నిర్వహించి శాంతింప చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఓ మెట్టు దిగారా? అనే చర్చ జరుగుతోంది. ఇటీవల కొడంగల్‌లో రేవంత్ రెడ్డి నిర్వహించిన పార్లమెంట్ అభ్యర్థి ప్రచారసభలో మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ వారు తనపై కుట్ర చేస్తున్నారని చెప్పారు. మొదటినుంచి రేవంత్ రెడ్డిని వ్యతిరేకిస్తూ వస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆయన సన్నిహిత ఎమ్మెల్యేల బృందం బిజెపి బీఆర్ఎస్ కుట్రల భాగస్వాములు కాకుండా మచ్చుగా చేసుకునేందుకే ముఖ్యమంత్రి రాజగోపాల్ రెడ్డి ఇంటికి వెళ్లారా అనే మరో చర్చ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి టిఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు కాంగ్రెస్ అధిష్టానాన్ని తనకు సీఎల్పీ నేతగా అవకాశం కల్పించాలని కోరారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పిసిసి అధ్యక్షుడిగా ప్రకటించడంతో మూడున్నర ఏళ్లగా అలకపూనిన ఆయన ఆత్మ గౌరవం, ఆత్మాభిమానం ఉన్న వారెవరు రేవంత్ రెడ్డి నాయకత్వం కింద పని చేయరంటూ రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానంపై పలు విమర్శలు చేసి బిజెపిలో చేరారు. ఉప ఎన్నికల్లో నిర్వహించిన ప్రచార సభలలో రేవంత్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి పై అనేక విమర్శలు చేశారు. ఓటమిపాలైన రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. తిరిగి ఎమ్మెల్యేగా గెలిచాక మునుగోడులో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. తాను సీఎం రేసులో ఉన్నానన్నారు. రేవంత్ రెడ్డికి పిసిసి పదవి ఇచ్చినప్పటి నుంచి మొదలుకొని ముఖ్యమంత్రి అయ్యాక సైతం ఆయనపై రాజగోపాల్ రెడ్డి విమర్శలు చేస్తూనే ఉన్నారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థిని బిసి సామాజిక వర్గాలకు చెందిన వారికి తమ కుటుంబ సభ్యుల పేర్లను అధిష్టానం వద్ద ఉంచినట్లు ప్రచారం జరిగింది. రాజగోపాల్ రెడ్డి నిర్ణయానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉన్న పిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిష్టానం ప్రకటించింది. కిరణ్ కుమార్ రెడ్డి సైతం కోమటిరెడ్డి బ్రదర్స్, భువనగిరి పార్లమెంట్ పరిధిలోని మిగతా ఎమ్మెల్యేలను కలిసి తన గెలుపుకు సహకరించాలని వేడుకున్నారు. ముఖ్యమంత్రిగా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డిపై ఉండడంతో రాజగోపాల్ రెడ్డి ఇంట్లో నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు అందరం కలిసికట్టుగా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన ఎమ్మెల్యేలకు సూచన చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లతోపాటు పలువురు భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



గత పాలకుల నిర్లక్ష్యంతోనే వెనకబాటు

- భువనగిరి సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్

నవతెలంగాణ-అడ్డగూడూరు

గత పాలకుల నిర్లక్ష్యంతోనే అడ్డగూడూరు మండలం అభివృద్ధిలో వెనుకబాటుకు గురైందని భువనగిరి సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అడ్డగూడూరు మండలం అభివృద్ధిలో వెనక పడడానికి కారణం గత పాలకుల నిర్లక్ష్యం వల్లే అన్నారు. అడ్డగూడూరు మండలానికి బునాదిగాని కాలువ తీసుకువస్తామని గత పది పదిహేను సంవత్సరాల నుంచి ఎన్నికల సమయంలో మాటలు చెబుతున్నారన్నారు. ఏదైనా ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి గెలిచినంక ప్రజలని, ప్రజా సమస్యలను పట్టించుకోవట్లేదన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు. స్థానిక సమస్యల ఎజెండాగా పేదల కోసం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలన్నారు, ఈ కార్యక్రమంలో బొల్లు యాదగిరి, బుర్రు అనిల్, వలంబట్ల శ్రీనివాస్ రావు, సిపిఐ(ఎం) మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం బాలాజీ షాపింగ్ మాల్ నిర్వాహకులు కృష్ణారామ్‌చౌదరి, రాజేశ్‌ల సహకారంతో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో విపరీతమైన ఎండలు ఉన్నందున ప్రయాణికుల దాహం తీర్చేందుకు సొంత ఖర్చులతో చలివేంద్రాన్ని ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు ఎంపీ చారి, ఆనంద్‌రావు, రామచంద్రం, యాదయ్య శ్రీను, నిఖిల్, కృష్ణ, సుగుణమ్మ, రజిత పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు



నవతెలంగాణ-బీబీనగర్

బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి జాహంగిర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ్మా పిలుపునిచ్చారు. బుధవారం బీబీనగర్ మండల పరిధిలోని ముగ్గంపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సాగు,తాగునీరు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి రైతులకు, వ్యవసాయ కూలీలకు అండాగ నిలబడిందని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కావాలని, కూలీలకు కనీస వేతనం ఇవ్వాలని అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన్న ఘనత సీపీఐ(ఎం) పార్టీది అన్ని గుర్తు చేశారు, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ అభ్యర్థి సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపైన అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం పార్లమెంట్లో తమ వాణి వినిపించి ప్రత్యేకమైన కృషి చేస్తారని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, పార్టీ శాఖ కార్యదర్శి బండారు శ్రావణ్, పార్టీ సభ్యులు, గ్రామ ప్రజలు, గంగమ్మ, నరసమ్మ, కళమ్మ, స్వప్న, పోచమ్మ, లక్ష్మమ్మ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరి

గత ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారంగా అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం సీఐటీయూ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కి మరియు డిడబ్ల్యూ అంగన్వాడి ప్రాజెక్టు జిల్లా అధికారి అధికారులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు హెల్పర్లు టీచర్లు హెల్పర్లు గ్రామాలలో పిల్లలకు విద్యాబుద్ధులు ఆరోగ్య సలహాలు చెపుతూ వీటితో పాటు ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకుపోవడం జరుగుతుందన్నారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం చర్చలకు పిలిచి అంగన్వాడీ టీచర్ల ఆయాల సమస్యలు పరిష్కరిస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్కు రెండు లక్షలు ఆయాకు హెల్పర్‌కు లక్ష ఇస్తామని ప్రకటించారని తెలిపారు. ఈ హామీలను అమలు చేయాలని కొత్త ఉత్తర్వులు జారీ చేసి ఎన్నికల అనంతరం ఇప్పటికే అనేకసార్లు మంత్రులు ఉన్న అధికారులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. పక్కనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్కడ అంగన్వాడి ఉద్యోగులకు సమ్మె కాలం వేతనాలు చెల్లించిందన్నారు. సమస్యలు పరిష్కారం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయడం లేదన్నారు. ఇప్పటికైనా అంగన్వాడి టీచర్లకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ టీచర్స్ కు రెండు లక్షలు వరకు లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు రామా నాయకులు సిద్దేశ్వరి అనిత కవిత వరలక్ష్మి లక్ష్మీ పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డీసీసీబీ మాజీ డైరెక్టర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

హైదరాబాదులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం డీసీసీబీ మాజీ డైరెక్టర్ నేలపట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పిల్లలమర్రి శ్రీనివాస్ నేత కలిసి వితపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఉన్న చేనేత సమస్యలపై చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించ వలసిందిగా, చేనేత సహకార సంఘాలకు రుణమాఫీ చేయవలసిందిగా చేనేత కార్మికులకు నూలు సబ్సిడీ, త్రిఫ్ట స్కీం పునరుద్ధరించవలసిందిగా కోరినట్టు తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. భువనగిరి ఎంపీ ఎన్నికల గురించి సీఎం గారు భువనగిరి లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని 7 నియోజకవర్గ ఇన్చార్జులు, ఎమ్మెల్యేలు వేముల వీరేశం మందుల సామెల్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీర్ల ఐలయ్య మాల్ రెడ్డి రంగారెడ్డి యాదాద్రి భువనగిరి నల్గొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దండెం సంజీవరెడ్డి శంకర్ నాయక్ చౌటుప్పల్ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ చిన్నగొని అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియకు సహకరించాలి



నవతెలంగాణ-భువనగిరి

ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియకు అందరూ సహకరించాలని, నామినేషన్ల దాఖలుకు ఎన్నికల నిబంధనలను పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కె.జెండగే వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం ఆయన కాన్ఫరెన్స్ హాలులో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా ఆయన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, అవలంబించాల్సిన విధానాలను వివరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 18 నుండి రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సెలవు రోజు ఆదివారం మినహాయించి, మిగితా అన్ని పని దినాలను కలుపుకుని, తుది గడువు అయిన ఈ నెల 25 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని అన్నారు. నిర్ణీత గడువు లోపు రిటర్నింగ్ అధికారి వద్దకు చేరుకున్న వారి నామినేషన్ ఫారాలు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. నామినేషన్ల సెక్యూరిటీ డిపాజిట్ క్రింద జనరల్ కేటగిరి చెందిన అభ్యర్థులు 25 వేలు, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు 12 వేల ఐదు వందలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని, అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తారని, రిటర్నింగ్ కార్యాలయం వద్ద 100 మీటర్ల వరకు 3 వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులకు వారు పోటీ చేసే నియోజకవర్గం లోని ఎవరైనా ఒక ఓటరు నామినేషన్ ను ప్రతిపాదిస్తే సరిపోతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బహు జన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, సిపిఎం బట్టుపల్లి అనూరాధ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి కూరవెంకటేశ్, సోమ రవీందర్ రెడ్డి, ముల్తాన్ షా, భారత రాష్ట్ర సమితి నుండి రచ్చ శ్రీనివాస రెడ్డి, భారతీయ జనతా పార్టీ నుండి రత్నపురం బలరాం, ఎదుగాని సంతోశ్, పాల్గొన్నారు.

ప్రజల మధ్య ఉండే అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ



నవతెలంగాణ-భువనగిరి

నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ బుదవారం పట్టణంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటే ఎర్రజెండా పార్లమెంట్లో ఉండాలని భువనగిరి నియోజకవర్గం నుండి సీపీఐ(ఎం)ని గెలిపించాలని పేద ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. వాటిని ఎదుర్కొనడానికి ఎర్రజెండా పార్టీ పార్లమెంట్లోకి పంపించాలని అదేవిధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, సీస్ బ్యాంకులో నల్లధనం ఉందని పేద ప్రజలకు ప్రతి కుటుంబానికి రూ.15 లక్షల ఇస్తానని హామీ ఇచ్చి వాటిని తుంగలో తొక్కారన్నారు. పేదలకు సంక్షేమ పథకాలను సబ్సిడీలను ఇవ్వకుండా కార్పోరేట్ నీరవ్ మోడీలాంటి వారికి సుమారు 30, 40 మంది కార్పొరేట్లకు బ్యాంకులలోను తీసుకొని వారికి మాఫీ చేయడం జరిగిందన్నారు. వాళ్ల నుండి ఎలక్ట్రో బాండ్ల పేరుమీద లక్షల రూపాయలు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఖాతాలలో వేసుకొని ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. వాళ్లకు తగిన బుద్ధి చెప్పాలంటే పేదల పక్షాన నిలబడ్డ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఎండి జహంగీర్ ను పార్లమెంటు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు వల్లాస్ అంజయ్య కొత్త లక్ష్మయ్య పాలడుగు రవి, బాలకృష్ణ, అరుణ్, రాంబాబు, సిఐటియు నాయకులు రవి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



రూ.9 వేల కోట్లతో అభివృద్ధి పనులు

- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంటు సభ్యుడిగా రూ.9వేల కోట్లతో వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టానని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బుధవారం గౌడ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ఎంపిక పని చేశానని విద్యా వైద్యం అందిస్తే ఉచితాలు అవసరం లేదన్నారు. ఎయిమ్స్ నిర్మాణం, జాతీయ రహదారుల నిర్మాణం తన ఆధ్వర్యంలో జరిగినట్లు చెప్పారు. 2000 కిలోమీటర్ల జాతీయ రహదారి వస్తే 500 కిలోమీటర్లు భువనగిరి పార్లమెంటు పరిధిలోనే చేపట్టానన్నారు లక్ష్మీనరసింహ బీమా ద్వారా బీమా సౌకర్యం కల్పించానన్నారు. బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి అశోక్, అసెంబ్లీ కన్వీనర్ చిరుగా శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శీను, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాసాపేట రాజు, రవి, సురేష్, శ్రీనివాస్ మహిళా మోర్చా ఉపాధ్యక్షులు లక్ష్మి మండల మహిళా మొర్చ అధ్యక్షురాలు అర్చన, శక్తి కేంద్రం ఇంచార్జీలు తెరల శంకర్, వడ్డేపల్లి కిషన్, భూత అధ్యక్షులు సందీప్, శంకర్ సోషల్ మీడియా కన్వీనర్ విద్యాధర్ ఆయాకులకు కుల సంఘాల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలనాగమ్మ యక్షగానం



నవతెలంగాణ-చౌటుప్పల్

శ్రీక్రోధి నామ తెలుగు సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం రాత్రి గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి 9వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని పట్టణకేంద్రంలోని కచ్చీరు వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులుగౌడ్, అధ్యక్షులు పోలోజు శ్రీధర్‌బాబులు జ్యోతిప్రజ్వలన, గణపతిపూజ, సరస్వతిస్తుతి నిర్వహించి ప్రారంభించారు. వివిధ రంగాల్లో సేవలు అందించిన వారిని ఘనంగా సన్మానించారు. బాలనాగమ్మ యక్షగానాన్ని వందలాది మంది ప్రజలు చూసి ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామీణ కళలను ప్రభుత్వం ప్రోత్సహించి కళాకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ సలహాదారులు ఎరుకల మల్లేశ్‌గౌడ్, చిక్క నర్సింహా, కొండూరు వెంకన్నగౌడ్, దొడ్డి రాములు, బొబ్బిళ్ల మురళి, చింతకింది అంజయ్యగౌడ్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, బడుగు లక్ష్మయ్య, గోశిక స్వామి, తాడూరు పరమేశ్, డాక్టర్ గడాల వెంకటేశ్వర్లు, బడుగు శ్రీరాములు, మోటె సత్తయ్య, బొడిగె ప్రభాకర్‌గౌడ్, పోలోజు రాజు, గోశిక బిక్షపతి, నర్సింహా, చిట్టిపోలు వెంకటేశం, బడుగు బాలరాజు, మల్కాపురం నర్సింహా, నలపరాజు లింగయ్య కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహా, కళామండలి సభ్యులు పాల్గొన్నారు.



పోరాటాల ద్వారా దళిత హక్కులు సాధించుకోవాలి



నవతెలంగాణ-భువనగిరి

పోరాటాల ద్వారా దళిత హక్కులను సాధించుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాశపాక దయాకర్ ఎర్రోళ్ల లింగస్వామి తెలిపారు. బుదవారం సీపీఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి భువనగిరి మండలం మరియు పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోట శంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా రాజ్యాంగాన్ని మార్చే దశలో కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ పాల్గొని సమావేశంలో ప్రభుత్వాలు దళితులపై అమలుపరుస్తున్న విధానాలపై మాట్లాడినారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ దళిత హక్కుల పోరాట సమితి నాయకులు కోట శంకర్ ఎడ్ల సుధీర్ దాసరి లక్ష్మయ్య ముడుగుల ఉప్పలయ్య పల్లెపాటి వెంకటేశం ఏసమల్ల రవీందర్ పల్లెపాటి వంశీ పల్లెపాడు కిషన్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నుకున్నారు. కన్వీనర్ గా కోట శంకర్కమిటీ సభ్యులుగా ఎడ్ల సుధీర్, దాసరి మారయ్య, ముడుగుల ఉప్పలయ్య, పల్లెపాటి వెంకటయ్య పల్లెపాడు వంశీ లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఏప్రిల్ 11 . 2024 | www.navatelangana.com

టెట్ దరఖాస్తు తేదీని పొడగించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

గతంతో పోలిస్తే ఈ సారి టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) పరీక్షకు తక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారని దీనికి కారణం అప్లికేషన్ ఫీజు భారీగా పెంచడం వల్లనే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ రోజుతో టెట్ దరఖాస్తు ముగుస్తుంనందున్న పెంచిన ఫీజును తగ్గించి దరఖాస్తు గడువు తేదీని పొడగించాలని జాజుల రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో ఫీజు రూ.200 ఉంటే ఇప్పుడు ఏకంగా రూ.1,000 చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రజక సహకార సంఘం అధ్యక్షునిగా మల్లేష్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక బాపూజీ రజక సహకార సంఘం అధ్యక్షులుగా మామిడాల బలా మల్లేష్‌ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షాలువతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి, బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల్లో గట్టినిఘా ఉంచాలి
- సెక్టార్ అధికారుల పాత్ర కీలకం
- నల్లగొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరిచందన



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నియమించిన అన్ని బృందాలు ఎన్నికల శిక్షణ అనంతరం ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని నల్లగొండ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ హరిచందన అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏఆర్ఓలు, సెక్టార్ అధికారులు, నియమించిన బృందాలతో నిర్వహించిన సమావేశంలో సూర్యాపేట కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ13 నల్లగొండ పార్లమెంట్ నియోజకపరిధిలో సూర్యాపేట,కోదాడ, హుజుర్‌నగర్ అసెంబ్లీ సెగ్మెంట్స్ ఉన్నాయన్నారు.అలాగే 14 భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధి తుంగతుర్తి 6 మండలాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమంలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో 729 ప్రాంతాల్లో 1201 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. గుర్తించిన 163 ప్రాంతాల్లో 238 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. అర్హులైన అందరికి ఎపిక్ కార్డులు జారీ చేయాలని సూచించారు. అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో వెబ్ క్యాస్టింగ్ చేపట్టాలని అన్నారు.మే 18 న నోటిఫికేషన్ విడుదల అవుతున్నందున నామినేషన్ ప్రక్రియ మొదలవుతుందని తెలుపుతూ జిల్లాలో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉంటే తెలపాలని అన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో 1201 కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నాని, జిల్లాలో 998333 మంది ఓటర్లు ఉన్నారన్నారు.ఇప్పటికే జిల్లాలో 48 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచామన్నారు.అన్ని కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో 112 రూట్స్ ఏర్పాటు చేసి 123 మంది సెక్టార్ అధికారులను నియమించమని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 6296 మంది సిబ్బందిని నియమించామని తెలిపారు.సూర్యాపేట, నల్లగొండ ఎస్పీలు రాహుల్ హెగ్డే,చందనాదీప్తి మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన అన్ని చెక్‌పోస్టుల్లో పటిష్టనిఘా ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తామన్నారు.గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో నిఘా పెంచామని అలాగే ఇప్పటికే రెండు పారా మిలటరీ బృందాలు జిల్లాలకు వచ్చాయన్నారు. పోలింగ్ రోజున, రూట్ వారీగా ఈవీఎంల తరలింపులో గట్టి బందోబస్తు నిర్వహిస్తామని ఎఫ్ఎస్‌టీ, ఎంసీసీబృందాలతో కలిసి పనిచేస్తున్నామన్నారు.సమావేశానికి ముందు వ్యవసాయమార్కెట్ గోదాంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్స్ ను పరిశీలించి ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేశారు.మీడియా సెంటర్, సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్, ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు.ఈ సమావేశంలో సూర్యాపేట అదనపు కలెక్టర్లు ప్రియాంక, బీఎస్.లత, నల్గొండ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ట్రైనింగ్ ఐపీఎస్ రాజేష్‌మీనా, ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, సీఈఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, డీసీఓ పద్మ, ఆర్డీఓలు వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించండి

- పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి



నవతెలంగాణ-నాంపల్లి

భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల అభివృద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యమని భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. బుధవారం నాంపల్లి మండలంలోని మేళ్ల వాయి గ్రామం సీపీఐఎం శాఖ సమావేశం కొమ్ము లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి హాజరై మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీలో ఉన్నారని, అలాగే సీపీఐ(ఎం) నుండి ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నాడని అన్నారు. గత పాలకుల పుణ్యమా అని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఎర్ర జెండాను ఆదరించి ప్రశ్నించే గొంతును పార్లమెంటుకి పంపించి ప్రజా సమస్యల పరిష్కారానికి భువనగిరి పార్లమెంటు అభివృద్ధికి తోడ్పడాలని, అందుకు భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొమ్ము ముఖేష్, కె వెంకటయ్య, కుందేళ్ళ పర్వతాలు, కృష్ణ, ఎం గీత, కవిత, జయసుధ, శ్వేత, సుజాత, నాగమణి, గిరి పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి



- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్
- స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

ఆరోగ్యవంతమైన దేశ రూపకల్పనతో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని రామన్నపేట మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జూనియర్ సివిల్ జడ్జి ఏ. ప్రదీప్ అన్నారు. బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రికిలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి వచ్చాక చికిత్స చేయించుకోవడం కంటే వ్యాధి రాకుండా తీసుకునే జాగ్రత్తలే ముఖ్యమని ఆయన తెలిపారు. కుటుంబ యజమాని అనారోగ్యంతో బాధపడుతుంటే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి పోతుందని, తద్వారా దేశ పురోభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ దురలవాట్లను విడనాడి కుటుంబ అభివృద్ధికి, దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో రామన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం డి మజీద్, సీనియర్ న్యాయవాదులు నరేందర్ రావు, జినుకుల ప్రభాకర్, ప్యానల్ అడ్వకేట్లు మామిడి వెంకట్ రెడ్డి, డేవిడ్, స్వామి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జగతయ్య, మొగిలయ్య, వైద్యులు డాక్టర్ శ్వేత, ప్రియాంక, డాక్టర్ మాదవా చారి, డాక్టర్ అంకిత, డాక్టర్ లింగా యాదవ్, డాక్టర్ ముఖిత్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది సాయిదీప్, వైద్య సేవలకు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధిలో పెరిగిన వేతనాలు అమలు చేస్తూ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రజలందరికీ తిండి పెడుతూ దేశ సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య విమర్శించారు.బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని గోపాలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్మికుల్ని ఉద్దేశించి ఐలయ్య మాట్లాడుతూ2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం వామపక్షాల ఒత్తిడితో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఫలితంగా కులి రేట్లు పెరిగాయని, తెలిపారు మోడీ ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కుదించడం మూలంగా పెండింగ్ బిల్లులు పెద్దఎత్తున పేరుకు పోయాయని, కార్మికుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2012 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన కనీస వేతన జీవోను బీఆర్ఎస్ అధికార ఉన్నంతకాలం సవరించలేదని వెంటనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీస వేతన జీవోను ప్రభుత్వం సవరించాలని కోరారు. రాష్ట్రంలో 31 లక్షల భూమి, ప్రభుత్వ భూమి ఉందని భూమిలేని ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున ఇవ్వాలని లక్షలాది మంది పేదలకు ఇళ్లు, స్థలాల్లేక ఇబ్బందులు పడుతున్నారని, కొత్త ప్రభుత్వం ఇస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారని తెలియజేశారు.వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా 272 నుండి 300 రూపాయలు దినకూలి పెరిగింది ఏప్రిల్ 1 నుండి అమలు చేస్తారని ప్రభుత్వాలు చెప్పిన ఎక్కడ కూడా అమలు కావటం లేదని మండుటెండలు పనిచేస్తున్న కూలీలకు నూరు 150 రూపాయలకు మించి రావటం లేదని కొలతలు ఎత్తివేసి ఏప్రిల్ మే నెలలో ప్రభుత్వ నిర్ణయించిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఉన్న పేదలందరికీ ఉపాధి హామీ చట్టం ద్వారా 200 రోజులు పనులు కల్పించి, రోజు కూలిరూ.800 ఇవ్వాలని వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వలన పని దినాలు తగ్గిపోయి కూలీలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు బెల్లి లింగయ్య, కార్యదర్శి వడ్లకొండ కావ్య, నాయకులు సాయిని శ్యామల, భద్రబోయిన పద్మ ,పల్లెబోయిన మల్లేష్, ఏలుకొండ వెంకన్న,దారా మంజుల, దేశగాని పద్మ, చిక్కుల అరుణ, గోసులస్వామి, నర్రాంల అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దాసరి హరి చందన



నవతెలంగాణ-మిర్యాలగూడ

లోకసభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన ఆదేశించారు. బుధవారం ఆమె మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాన్ని, ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూములను, ఈవీఎంల కమిషనింగ్ రూములను పరిశీలించారు. ఈవిఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేయాల్సిన సీసీ కెమెరాలు, భద్రత ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలను చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇక్కడే డిఆర్‌సి కేంద్రాలను, స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసిన విషయాన్ని తెలుసుకొని గతంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో శ్రీనివాస్ రావు, డిఎస్పి రాజశేఖర్ రాజు, తహసిల్దార్ హరిబాబు తదితరులు ఉన్నారు. జిల్లా మరింత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని కోరారు. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వారు సూచించారు.

ఉగాది పురస్కారం అందుకున్న పంచాయతీ కార్యదర్శి గిరిజకుమారి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని మాచవరం బూరుగడ్డ గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం శ్రీ రామాంజనేయ ఆసరా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో సేవలందించిన వారికి ఇచ్చే ఉగాది పురస్కార సేవ అన్నారు.సామాజిక సేవా కార్యక్రమాల విభాగంలో పంచాయతీ కార్యదర్శి శ్రీమతి మంత్రిప్రగడ గిరిజకుమారి అవార్డుకు ఎంపికయ్యారు.మాచవరం గ్రామంలో ఉగాది పర్వదినం రోజున శ్రీమతి మంత్రిప్రగడ గిరిజకుమారికి అవార్డును అందజేసి శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మెన్ చిమట సైదులు, వైస్‌చైర్మెన్ ఆవుల పెద్ద చంద్రయ్య, కళాకారులు, రౌతు వెంకటేశ్వర్లు, ఎరగాని గోపాలం, గడ్డం సత్యనారాయణ మాడుగుల లింగయ్య, అద్దంకి మాధవి, మాడుగుల పద్మ, ఆవుల సైదమ్మ, తుమ్మల సునీత, మౌనిక ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీఎంను కలిసిన మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకున్నందున తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వై.నరేష్ అధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములుతో పాటు కౌన్సిలర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్లకు, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎం జి యు సైకాలజీ అధ్యాపకుడు ఏ అరవింద్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

డాటి కే మన్మోహన్‌సింగ్ పర్యవేక్షణలో కాగ్నటివ్ స్టైల్స్ ఆఫ్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ఇన్ రిలేషన్‌టు దేర్ స్ట్రెస్ అండ్ అడ్జస్ట్మెంట్ అనే అంశంపై తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థులపై పరిశోధన చేసి తన పరిశోధనా గ్రంథాన్ని సమర్పించినందుకు గాను డాక్టరేట్ పట్టా అందుకున్నారు.తన పరిశోధన ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక ఒత్తిడిలు, వారు స్వాభావికంగా అధిగమించే పద్ధతులు క్షుణ్ణంగా అధ్యయనం చేసినట్లు తెలిపారు.ఎక్కువగా గ్రామీణ మధ్యతరగతి కుటుంబాల నేపథ్యం నుంచి వచ్చిన విద్యార్థులు అడ్జస్ట్మెంట్, అకాడమిక్ ఆర్థిక ఒత్తిళ్లకు గురవుతున్నట్లు తెలిపారు.వాటిని అధిగమించేందుకు సమగ్రశైల, ఇంటిటివ్, సిస్టమాటిక్ స్టైల్ వంటి భిన్న పద్ధతులను అవలంబిస్తున్నట్లు తెలిపారు.ఈ పరిశోధన ద్వారా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అధ్యాపకులు, కళాశాలల యాజమాన్యం ఆవిలోకన చేసుకొని స్నేహపూర్వక స్నృహద్భావ వాతావరణం ఏర్పాటుకు ఉపకరిస్తుందని తెలిపారు. తమ సహచర అధ్యాపకుడు డాక్టరేట్ పట్టా అందుకోవటం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ కె.అరుణప్రియ, ఓఎస్‌డీటూ బీసీ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి తదితర అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఫూలే జయంతిని జయప్రదం చేయండి



నవతెలంగాణ-రాజపేట

భారతదేశంలో సామాజిక విప్లవానికి నాంది పలికిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు ఫూలే 198వ జయంతిని ఏప్రిల్ 11న గురువారం రాజపేట మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ బుధవారం తెలిపారు. కావున పార్టీలకతీతంగా, కులాలకతీతంగా అధిక సంఖ్యలో హాజరై ఫూలే మహనీయుని జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసి ఆమహనీయుని జ్ఞాపకాలను నెమరు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

సైదులు మరణం పాఠశాలకు తీరని లోటు

నవతెలంగాణ-త్రిపురారం

చెన్నైపాలెం ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు సామ సైదులు మరణం పాఠశాలకు తీరని లోటని చెన్నైపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన సైదులు చిత్ర పటానికి ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులతో కలిసి పూలదండ వేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. నిత్యం విద్యార్థుల ఉన్నతి కోసం తాపత్రయపడే సైదులు మరణం వెల కట్టలేనిదని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, సైదయ్య, అంజమ్మ, మక్ల, నర్సింహస్వామి, మాలోత్ దశరథ్ నాయక్, శ్రీదేవి, దుర్గా మల్లేశ్వరి, తీర్పమ్మ, రాము, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

నూతనకల్: ఇటీవల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యాస శంభారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి మృతుని మృతదేహానికి పూలమాలలేసి శ్రద్ధాంజలి ఘటించి ఘననివాళులర్పించారు.అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన గుండగాని సత్తెమ్మ మృతదేహంపై పుష్పక ఉత్సవం నుంచి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి,కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,కాంగ్రెస్ జిల్లాప్రధాన కార్యదర్శి కల్లెంకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు కట్టమల్లారెడ్డి, కాంగ్రెస్‌మహిళా మండలఅధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళవెంకన్న, మండల నాయకులు బండపల్లిసాగర్, జటంగి గణేష్‌యాదవ్, బంటు బద్రి, కందుకూరిశ్రీకాంత్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నెల్లుట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ లయన్స్ క్లబ్‌కు అవార్డుల పురస్కారం



నవతెలంగాణ-నకిరేకల్

ఉత్తమ సేవలు అందించినందుకుగాను నకిరేకల్‌లయన్స్ క్లబ్‌కు అవార్డుల పురస్కారం లభించింది.ఉత్తమ క్లబ్‌గా నకిరేకల్ లయన్స్ క్లబ్ ఎన్నికయింది.ఉత్తమ అధ్యక్షుడిగా ఉప్పల వెంకటరమణ, ఉత్తమ కార్యదర్శిగా అండెం వెంకటేశ్వర్లు, ఉత్తమ కోశాధికారిగా వరకాంత నారాయణరెడ్డికి రీజియన్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో అవార్డులను అందజేసినట్లు క్లబ్ రీజియన్ చైర్మెన్ బచుపల్లి రవీంద్రరావు తెలిపారు.లయన్స్ క్లబ్‌కు తొమ్మిది అవార్డులు రావడం పట్ల క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ యానాల మోహన్‌రెడ్డి, జోన్ చైర్మెన్ రావిరాల అశోక్, రేపాల సతీష్,డిస్ట్రిక్ట్ చైర్మెన్లు ఎర్ర శంభులింగారెడ్డి, ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, బొల్లం కృష్ణమూర్తి, నెమరుగొమ్ముల రామ్మోహన్‌రావు, డాక్టర్ రౌతు వీరబ్రహ్మం, దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు, తక్కల్లపల్లి ప్రభాకర్‌రావు హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుని పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం జిలకరకుంట తండా ప్రాదమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా పనిచేస్తున్న పసుల కాశయ్య పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ కు చెందిన డి. రాజు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న పసుల కాశయ్య ఎటువంటి సెలవు పెట్టకుండా, పై అధికారుల అనుమతి లేకుండా పాఠశాల విధులకు గైర్హాజర్ అవుతున్నారని తెలిపారు. కానీ పాఠశాల విధుల్లో హాజరైనట్టు రిజిస్టర్లో దొంగ సంతకాలు నమోదు చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా సహోపాధ్యాయునితో కలిసి వంతుల వారిగా, షిఫ్ట్ పద్ధతిలో స్కూల్ ని నడుపుతున్నారని ఆరోపించారు. అట్టి ప్రధానోపద్యాయుని పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, పాఠశాలను వారు పూర్తిగా షిఫ్ట్ సిస్టంలో నడుపుతున్నారు. ఈ పాఠశాలలో ఒకరు హాజరైతే, మరొకరు హాజరు కాని పరిస్థితి ఉంది. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు ఉన్నతాధికారుల నుండి ఎటువంటి సెలవు అనుమతి లేకుండా మిర్యాలగూడ పట్టణంలో తన వ్యక్తిగత పనుల నిమిత్తం అనగా వైన్స్ టెండర్ లు అని, రియల్ ఎస్టేట్ పనులు అని తిరుగుతూ ఉంటాడు. కానీ పాఠశాలలో మాత్రం ప్రతిరోజు హాజరైనట్లుగా, విద్యార్థులకు పాఠాలు బోధించినట్లుగా రిజిస్టర్లో సంతకాలు పెడతాడు.ఇలా ఒకరోజు ఒకరు, మరొకరోజు మరోకరు వంతుల వారిగా డ్యూటీలు పంచుకుంటారు.ఈ విషయంపై కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాధికారికి తెలిసినా వారు పట్టించుకోలేదని ఆరోపించారు. తనకు రాజకీయ అండదండలు ఉన్నాయని, ఉపాధ్యాయ సంఘం, అండదండ ఉన్నదనే ధీమాతో ఉన్నతాధికారులకు ఆమ్యామ్యాలను అప్పజెప్తూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఉపాధ్యాయులు ఇద్దరూ షిఫ్ట్ సిస్టంలో పాఠశాల నడుపుతూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన చెందారు. ఒ పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి పాఠశాలలపై శ్రద్ధ వహించి తనిఖీలు చేయాలని సూచించారని, ముఖ్యంగా గిరిజన తండాల్లో ఉన్న పాఠశాలలపై దృష్టి సారించాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. అయినప్పటికీ జిలకరకుంట తండా ప్రధానోపాధ్యాయులు పసుల కాశయ్య మార్చ్ నెల 23, 26,30వ తేదీలలో అదేవిధంగా ఏప్రిల్ 3న ఉన్న తాధికారుల నుండి ఎలాంటి సెలవు అనుమతి లేకుండా విధులకు డుమ్మా కొట్టి మిర్యాలగూడ పట్టణంలో తన సొంత పనుల నిమిత్తం యాదేచ్ఛగా తిరిగాడ ని, ఆ తరువాత ఆయా తేదీలలో పాఠశాల విధులకు హాజరయినట్లుగా, పాఠాలు బోధించినట్లుగా రిజిస్టర్‌లో సంతకాలు పెట్టినాడు. దీనికి సంబందించి కాంప్లెక్స్ ప్రదానోపద్యాయులను వివరణ కోరగా ఆయా తేదీలలో ప్రదానోపద్యాయులు పసుల కాశయ్య సెలవు అనుమతి తీసుకోలేదని పేర్కొన్నారు. వీటికి సంబందించిన జీపీఎస్ సిస్టమ్‌తో కూడిన వీడియో ఫుటేజీలను, ఫొటోలు, సంబంధిత పత్రాలు కూడా కలెక్టర్‌కు అందచేసినట్లు తెలిపారు.విధుల నిర్లక్ష్యానికి పాల్పడిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుల కాశయ్యపై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చండూర్ కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-చండూరు

తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోరిమి ఓంకారం, (టస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, కావలి అంజనేయులు, పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,ఎంపీటీసీ పల్లె వెంకన్న, దోటి వెంకటేష్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపునకు కృషి చేస్తామని సీఎంకు మాటిచ్చారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి నివాసంలో భువనగిరి ఎంపీ గెలుపుపై సమావేశం నిర్వహించారు.(టస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, సీఎంకు 2024 డైరీ, క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గందూరి జనార్ధన్, గంట సత్యం, నల్లగంటి మల్లేష్, తదితరులు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

డిగ్రీ 1, 3, 5 సెమిస్టర్ల రీవాల్యూయేషన్ ఫలితాలు విడుదల

నార్కట్‌పల్లి : మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం డిగ్రీ 1, 3, 5 సెమిస్టర్ల రీవాల్యూయేషన్ ఫలితాలు బుధవారం విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా ఉపేందర్‌రెడ్డి తెలిపారు.ఫలితాల పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో, యాప్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

అంగన్వాడీ కేంద్రాలను పిల్లలు, తల్లులు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని భువనగిరి సీడీపీఓ ఎం.స్వరాజ్యం కోరారు. బుధవారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ నగర్, అర్బన్ కాలనీల్లో నిర్వహించిన ఈసీసీ డే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే. పద్మ అంగన్వాడీ టీచర్లు కే. సునీత, సీ ఎచ్ రూప, అంబేద్కర్ నగర్, అర్బన్ కాలనీ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-దేవరకొండ



పార్లమెంట్ ఎన్నికల సమయములో నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు గట్టి షాక్ ఇచ్చారు. దేవరకొండ మండలంలోని జరుపుల తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జారుపుల సర్యానాయక్,మాజీ ఉప సర్పంచ్ జరుపుల కోటేష్ నాయక్,మాజీ వార్డు సభ్యుల తోపాట బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, యువకులు బుధవారం ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్టలో చేరారు. పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ట అందిస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను చూసి ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ దేవేందర్‌నాయక్, బిక్కు నాయక్ , లోచన్ సింగ్ , వడ్త్యా బిక్కు, మాజీ ఎంపీటీసీ మరియు తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల బకాయిలు రూ.50 కోట్లు

- 17 నెలలుగా విడుదల కానీ మెస్‌చార్జీలు
- నిర్వహణ కష్టంగా మారిందంటున్న అధికారులు
- అప్పులు తెచ్చి విద్యార్థులకు భోజనం పెడుతున్న అధికారులు

నవతెలంగాణ-దేవరకొండ



నల్లగొండ జిల్లాలో సంక్షేమ వసతి గృహాల బకాయిలు భారీగా పేరుకుపోయాయి. 17 నెలలుగా గిరిజన వసతి గృహాల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో నిర్వహణ తలకు మించిన భారంగా మారిందంటూ వసతి గృహ సంక్షేమ అధికారులు వాపోతున్నారు. ఎస్సీ, బీసీ వసతి గృహాల బకాయిల నిధులు గత సెప్టెంబర్ వరకు నిధులు విడుదల చేశారు. కానీ గిరిజన వసతిగృహాలకు మాత్రం 17 నెలలుగా ఒక్క పైసా చెల్లించలేదు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల విడుదలకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేస్తామని చెప్పినా ఇప్పటివరకు పైసా విడుదల కాని పరిస్థితి ఉందని వసతి వసతి గృహ నిర్వాహకులు అంటున్నారు. సంక్షేమ వసతి గృహాలకు కనీసం డైట్ చార్జీలకు సంబంధించిన బిల్లులు కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. మరో వారం రోజులలో 2023-24 విద్యా సంవత్సరం ముగియ నుండటంతో ఆలోపు నిధులు విడుదల కోసం వసతి గృహాల నిర్వహణ అధికారులు బిల్లులు సమర్పించి ఎదురుచూస్తున్నారు. ప్రతినెల హాస్టల్ నిర్వాహకులు బిల్లులు చేసి ట్రెజరీలో సమర్పించడం, బిల్లుల కోసం ఆశతో ఎదురు చూడడం. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల పరిధిలో 114 హాస్టల్లున్నాయి. వీటి పరిధిలో 17,754 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ మూడు సంక్షేమ శాఖలకు సంబంధించిన హాస్టల్ల బిల్లులు దాదాపు రూ. 50 కోట్లు పెండింగులో ఉన్నట్లు సమాచారం. జిల్లాలో ఎస్టీ 42 హాస్టల్లో 9,139, ఎస్సీ 26 హాస్టల్లో 4,916, బీసీ 46 హాస్టలలో 3,699 మంది విద్యార్థులు ఉన్నారు.

అప్పులు చేసి నిర్వహణ..

వసతి గృహాల నిర్వాహనకు సంబంధించి చెల్లింపులను ప్రభుత్వం గ్రీన్ ఛానల్ పద్ధతిలో ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది. కానీ ఈ నిర్ణయం ఇప్పటివరకు అమలు కాలేదు. గతంలో వసతి గృహాలకు సంబంధించిన చెల్లింపులు ప్రతి త్రైమాసికంలో ఒకసారి జరిగేవి. ఒక్కోసారి చెల్లింపులు నిలిచినప్పటికీ ఆ తరువాత త్రైమాసికలో ప్రాధాన్యత క్రమంలో నిధులను విడుదల చేయడంతో నిర్వాహకులకు కొంత ఊరట దక్కేది. కానీ గత 17 నెలలుగా సంక్షేమ వసతి గృహాలకు సంబంధించిన బిల్లులు క్లియర్ కాలేదు. గత ఏడాది జూన్‌లో నిధులను విడుదల చేసిన ప్రభుత్వం.. ఆ తర్వాతి నుంచి చెల్లింపులు అన్ని నిలిపివేసింది. ఎస్సీ, బీసీ వసతి గృహాలకు మాత్రం గత సెప్టెంబర్ వరకు బిల్లులు చెల్లించారు. వీరికి కూడా 8 నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో నిర్వాహకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రతినెల కిరాణా సరుకులు, కూరగాయలు, ఇతర సరుకుల కోసం వసతి గృహ సంక్షేమాధికారులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరి కొంతమంది హాస్టల్ నిర్వాహకులు 5 రూపాయల చొప్పున వడ్డీలకు తెచ్చి హాస్టల్ విద్యార్థుల కడుపులు నింపుతున్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతినెల వేతనాలు చెల్లిస్తున్న, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు మాత్రం విడుదల చేయడం లేదు. కొన్ని ప్రాంతాలలో వ్యాపారులకు తరువాత డబ్బులు చెల్లిస్తామని ,ఇప్పటివరకు సరుకులు తీసుకోగా.. ఇప్పుడు బకాయిలు చెల్లిస్తేనే సరుకులు ఇస్తామని వ్యాపారులు తేల్చి చెప్పడంతో సంక్షేమ అధికారులు తల పట్టుకుంటున్నారు. కొంతమంది వ్యాపారులు ఇచ్చిన సరుకులకు బిల్లులు రాదో ఏమో అని భయంతో సకులిస్తుండడం, మరి కొంతమంది వ్యాపారులు హాస్టల్ నిర్వాహకులతో గొడవలు పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. దీంతో సరుకులు ఇవ్వడం మానేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే హాస్టల్ సంక్షేమ శాఖ అధికారులు సైతం చేతులు ఎత్తేసే పరిస్థితి దాపరిస్తుంది .దీంతో విద్యార్థులు రోడ్డు పైకి రాక తప్పని పరిస్థితి.

విద్యార్థుల భోజనంపై ప్రభావం..

హాస్టళ్లకు నిధులు విడుదల చేయకపోవడంతో ఆ ప్రభావం విద్యార్థులకు అందించే భోజనంపైన తీవ్రంగా పడుతోంది. అరువు పద్ధతిలో సరుకులు తీసుకు వస్తున్నప్పటికీ నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. వారంలో రెండు రోజులు ఉడికించిన గుడ్లు, ఒకరోజు మాంసాహారం ఇవ్వాల్సి ఉండగా, చాలా హాస్టల్లో పప్పు, చారు, కూరగాయలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారని వాపోతున్నారు.

హాస్టల్ మెస్ చార్జీలు విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ



హాస్టల్ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ డిమాండ్ చేశారు. గతంలో సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని, పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సైకిల్ ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం మేస్చార్జీలను పెంచుతామని పేపర్లో ప్రకటనలు ఇచ్చింది తప్ప ,జీవో విడుదల చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే సంక్షేమ హాస్టల్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్



వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని మగ్దంపల్లి గ్రామంలో సొసైటీ మార్కెట్ కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సింహ్మా మాట్లాడుతూ గ్రామంలోని సొసైటీ మార్కెట్లో గత 15 రోజుల నుండి 50 మంది పైగా రైతులు తాము పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చి పడిగాపులు కాస్తున్నారని అన్నారు. కావున ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా కాలువలు చెరువులు బావులు బోర్ల కింద నాటు పెట్టిన వరి కోతదశకు వచ్చి కోతలు కోసి ధాన్యాన్ని 15 రోజులు పైగా ఐకెపి సొసైటీ కేంద్రంలో రాశులు పోసి కొనుగోలు కోసం రైతాంగం ఎదురుచూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని సమీకరించి ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మాజీ కార్యదర్శి బండారు శ్రీరాములు, శాఖ కార్యదర్శి బండారి శ్రావణ్, రైతులు పాదం లలిత, కాసాని ఐలమ్మ, శెట్టి చంద్రకళ, భాను, అజయ్, పాదం గణేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెండు భాస్కర్ రెడ్డి నవ తెలంగాణ రాజపేట: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీ కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు మెండు భాస్కర్ రెడ్డి బుధవారం సీఎం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసిన సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు పార్టీ అభివృద్ధి ఎన్నికల నియమాలు గురించి చర్చించారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకో రావాలని సీఎం రాజగోపాల్ రెడ్డి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వివరించారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.

లైంగిక వేధింపుల ఉపాధ్యాయున్ని తొలగించాలి

- భాదిత కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలి
- ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-గుండాల



మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించి, లైంగిక వేధింపులకు పాల్పడ్డ ప్రధానోపాధ్యాయుడు అండెం మాధవరెడ్డిని సర్వీస్ నుండి పూర్తిగా తొలగించి విచారణ వేగవంతం చేసి బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో బాధిత కుటుంబాలను పరామర్శించి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అన్నెపర్తి మమత మహిళా సంఘాల ప్రతినిధులుతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు భాధ్యతను విస్మరించి మద్యం సేవించి విధులకు హాజరై విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ సంవత్సర కాలంగా లైంగిక వేధింపులకు పాల్పడుతూ తల్లిదండ్రులకు ఎవరికి చెప్పకూడదని భయభ్రాంతులకు గురిచేసి, గుట్టు చప్పుడు కాకుండా తన అరాచకాన్ని దీర్ఘకాలికంగా కొనసాగించాడని ఆరోపించారు. జిల్లా, మండల విద్యాశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం వల్ల లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులు, మహిళలకు విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో రక్షణ కరువై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు ప్రతినిత్యం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుండాలలోని బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండి ఖలీల్, బత్తిని భిక్షం స్థానికులు లక్ష్మి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మండలం ఫతేపురం గ్రామంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన గ్రామ శాఖ అధ్యక్షుడు నూకల రామిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ కాంగ్రెస్ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్‌లో చేరినవారిలో నాయకులు కొనుగంటి అచ్చిరెడ్డి, మచ్చ వెంకన్న, ఆరెశ్రీ మోహన్, కాకతీయ సత్యనారాయణ, నందిపాటి అంబేద్కర్, మచ్చ సాగర్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఫత్తేపురం గ్రామం నుంచి పార్టీ నాయకులు మేకల వెంకటరెడ్డి, అలుగుబెల్లిసైదిరెడ్డి సోమప్ప దేవస్థానం కమిటీ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, రాచకొండ అజయ్, కత్తి శ్రీనివాస్‌రెడ్డి,ఎస్టీ సెల్‌అధ్యక్షులురామావత్ పాండునాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సిద్ధపంగరామకృష్ణ భార్గవ్ సైదులు పట్టణ కాంగ్రెస్ నాయకులు, సింగల్ విండో డైరెక్టర్ తాళ్ల సురేష్‌రెడ్డి, దేవులపల్లి శంకరాచారి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-నూతనకల్



ఇటీవల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యాస శంభారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి లు మృతుడి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన,గుండగాని సత్తెమ్మ మృతదేహంపై పుష్పక ఉత్సవం నుంచి శ్రద్ధాంజలి ఘటించి ఘననివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్టారెడ్డి, ఉపాధ్యక్షులు కట్టమల్లారెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, మండల నాయకులు బండపల్లి సాగర్, జటంగి గణేష్ యాదవ్, బంటు బద్రి, కందుకూరి శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నెల్లుట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు

విధులు నిర్వహించకుండానే జీతం

- ఎక్సైజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ తీరు
- అటెండర్లకు డబ్బులిచ్చి అటెండెన్స్ రిజిస్టర్‌లో విధులు
- సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేసినా మారని పరిస్థితి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

విధులు నిర్వహించకుండానే ఓ అధికారి తన జేబుల్లోనికి జీతం వస్తూ పడుతుంది. ఆయన కొన్నేండ్లుగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ శాఖలో పనిచేస్తూ దేవరకొండ నుంచి జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖకు జూనియర్ అసిస్టెంట్‌గా డిప్యూటేషన్‌పై వచ్చి తన సొంత ఊరికి మాకం మార్చి విధులు నిర్వహించకుండా ప్రతినెలా జీతం తీసుకుంటున్నట్లు విశ్వనీయ సమాచారం.ప్రభుత్వ అధికారి అంటూ నిరుపేద ప్రజలకు మోసం చేస్తూ వారి దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసి తిరిగి ఇవ్వకపోవడంతో బయటపడిన ఉద్యోగి నిర్వాహకం.. ఈ విషయంపై జిల్లా సూపరింటెండెంట్ ఎక్సైజ్‌శాఖకు కొందరు వ్యక్తులు మాట పూర్వకంగా కంప్లైంట్ చేసిన మారని పరిస్థితి. ఆ ఉద్యోగి తన మిత్రులకే టోకరా వేస్తూ ఉద్యోగం అడ్డుపెట్టుకొని అరాచకాలు చేస్తూ విధులు నిర్వహించకుండా కార్యాలయంలోని అటెండర్లకు డబ్బులు ఇచ్చి అటెండెన్స్ రిజిస్టర్ లో విధులు నిర్వహించకుండానే ఒకేసారి వారం రోజుల సంతకాలు చేసి జీతం తీసుకుంటున్న వైనం. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు శూన్యం.స్థానిక అధికారులు అతనిపై చర్యలు తీసుకోలేక పోతున్నందున ఉద్యోగిపై హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నందు బాధితుల ఫిర్యాదులు సమర్పించుటకు సిద్ధపడుతున్నారు.ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు కండ్లు తెరిచి ఆ ఉద్యోగి సంగతి చూసి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్లకు సూచించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

నవతెలంగాణ-భువనగిరి



తాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం ఆమె రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలం పూర్తి అయ్యి వర్షాలు వచ్చేవరకు తాగునీటి సరఫరా అంశంపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో తాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రతి జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, క్షేత్ర స్థాయిలో వచ్చే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, చివరి ఆవాస ప్రాంతాలు తాగు నీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, పట్టణాలలో, గ్రామాలలో తాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గురించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, తాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని, పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలు ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు . వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులను వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షా లోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే. గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ హుజూర్ నగర్

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మధ్యాహ్న భోజన కార్మికులు సంతకాలు చేసి బుధవారం రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ డిసెంబర్ 2023 డిసెంబర్ నెల నుండి బిల్లులు రావాలని అదేవిధంగా వంట కార్మికుల గౌరవ వేతనం రాగిజావ అల్పాహారం టిఫిన్ వంట బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నామన్నారు పాఠశాలలో ముగిసే సమయం ఆసన్నమైనదన పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు అన్నింటిని కూడా జాప్యం లేకుండా వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు గ్రేస్ మనీ రూపవరం మంగమ్మ సంధ్య సామ్రాజ్యం మంగతాయి పద్మ నాగమణి సక్కుబాయి రాములమ్మ వెంకటమ్మ జయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేట



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక సుమంగలి ఫంక్షన్‌హాల్ లో జరిగిన పార్లమెంటు ఎన్నికలసన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ వాళ్లకు అహంకారం, అధికార మదం ఎక్కువ అయిందని విమర్శించారు.కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా,కేసీఆర్ వల్లనే కాంగ్రెస్ వాళ్లకు పదవులు వచ్చాయని ఎద్దేవా చేశారు. గులాబీ జెండానే తెలంగాణ కు రక్ష...కాంగ్రెస్ చేతకాని తనం వల్లనే నాగార్జున సాగర్ డ్యామ్ కేంద్రం పరిధిలోకి వెళ్ళిందన్నారు.పాలన చేతకాక అక్రమ కేస్ ల పేరుతో టైమ్ పాస్ చేస్తున్నారని కాంగ్రెస్ పై మండిపడ్డారు.సాగర్ డెడ్ స్టోరేజ్ లో కూడా ఆయకట్టు కింద నీళ్ల ఇచ్చి కాపాడిన ఘనత కేసీఆర్‌దేనన్నారు.ఇప్పుడు వ్యతిరేక మీడియా కేసీఆర్ పై విషం చిమ్ముతున్నదని ధ్వజమెత్తారు.కాళేశ్వరం లో మూడు పిల్లర్లు కుంగితే కేసీఆర్ తప్పు ఎలా అవుతుందిరా సన్నాసుల్లారా...అని ప్రశ్నించారు.ఇప్పటికీ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్ల లిఫ్ట్ చేసి నీళ్ల అందించచ్చని పేర్కొన్నారు.కేసీఆర్ కి ఎక్కడా ఆదరణ వస్తుందో అని భయంతో కాళేశ్వరం పై అబద్దాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.కేసీఆర్ సూర్యపేట కు వచ్చి, రైతుల వద్దకు రాగానే , కాంగ్రెస్ వాళ్ల లాగులు తడిసిపోయాయని ఎద్దేవా చేశారు. వెంటనే కాళేశ్వరం బాహుబలి మోటార్లు అన్ చేసి నీళ్ల ఇచ్చారని పేర్కొన్నారు. మరి ఆ సోయి అప్పుడు ఎక్కడికి పోయిందన్నారు.సిగ్గు లేని దద్దమ్మలు కాంగ్రెస్ వాళ్లని, కనీస అవగాహన, బాధ్యత లేని మూర్ఖులు కాంగ్రెస్ వాళ్లని ఆరోపించారు.కేసీఆర్ ఒక్కరోజు బయటికి వస్తేనే లాగులు తడిసినయని అన్నారు.ఒకన్నీ మించి ఒకడు అవాకులు చవాకులు మాట్లాడితున్నారని. ఖబడ్దార్ కేసీఆర్ జోలోకి వస్తే బొంద పెడతామని హెచ్చరించారు.కేసీఆర్‌ను ఒక్క మాట అన్న సహించమని హెచ్చరించారు. బీజేపీ, కాంగ్రెస్ జాతీయ పార్టీలకు ఎంపీ అభ్యర్థులు దొరకడం లేదని, అందుకే కేసీఆర్ తయారు చేసిన నాయకులను పార్టీలోకి గుంజుకొని టికెట్లు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు లాంటి వాళ్ళను తన్ని తరిమేసినం.. మీరెంతా అని మండిపడ్డారు.కాంగ్రెస్ వాళ్ల దారి దోపిడీ దొంగల్లాగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.నల్గొండ జిల్లా మంత్రులు రైస్ మిల్లర్లను పీడించి, అక్రమ వసూళ్ల చేశారని ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే ఈ ప్రభుత్వం అహంకారం తగ్గుతుందన్నారు.ఈ సమావేశంలో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డి,మాజీ ఎంపీ, జిల్లా అధ్యక్షుడు లింగయ్యయాదవ్,రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ,మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ,జెడ్పీ వైస్‌చైర్మెన్ వెంకటనారాయణ,మాజీ గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్ పాల్గొన్నారు..

చీరల పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని అర్బన్ కలనిలో బుధవారం అనుజుమన్ ఇస్లాహుల్ ముస్లిమీన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ జిల్లా అధ్యక్షులు ఎం.ఎరహీం ఇక్బాల్ చౌదరి, అమీన్, మైమన్, నేహాల్ పాల్గొన్నారు.